## మీకు నేనున్నా... రైతులెవరూ భయపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించారు. ప్రభుత్వం ఎన్నికుతంత్రాలు, ఎంత వేధించిన మొక్కవోని దీక్షతో గిరిజన రైతులు చేసిన పోరాటం గర్వించ దగినదని అన్నారు. మి పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని అది మి విజయమని అన్నారు. మీ అభిప్రాయాలూ గౌరవించాలని నా తరపున ప్రభుత్వానికి మళ్ళీ లేఖ రాస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే లగచర్ల బాధిత రైతులను పరామర్శించడానికి వచ్చానని అన్నారు. ప్రభుత్వం ఏ ఇబ్బందీ పెట్టినా మివెంట నేను, బిజెపి ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో మహిళలందరిని ఆర్థికంగా, శక్తివంతంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

సాధించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం గ్రామీణాభివృద్ధి సంస్థ సంబంధించి వివిధ పథకాలలో 2024-25 నిర్దేశిత లక్ష్యాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోని 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మహిళలను స్వయం సహాయక సంఘాల్లో నూతనంగా సభ్యురాలుగా నమోదు ప్రక్రియను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే 100% పూర్తిచేసి, రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి చిన్న ఓబులేష్, అదనపు పీడీ రాజేశ్వరి, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ఎమ్మెల్యే శ్రీహరి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ఏ ఒక్క పేదవాళ్లకు ఇబ్బంది కలగదని ఆయన అన్నారు. ఈరోజు అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుంచి రైతులకు సాగునీటిని విడుదల చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. జూరాల ప్రాజెక్ట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల పట్టణ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, చుక్క ఆశి రెడ్డి ,వినయ్ కుమార్ రెడ్డి, విష్ణు, జగన్మోహన్ రెడ్డి ,గణేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్‌లో ఘనంగా రైతు దినోత్సవం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఈరోజు అమ్రాబాద్ ఎస్బిఐ బ్యాంక్ లో రైతు దినోత్సవం రైతులతో కలిసి బ్యాంకు మేనేజర్ ఘనంగా జరిపి నారు మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగే విధంగా ప్రతి సంవత్సరము రైతుల సకాలంలో బ్యాంకులో తీసుకున్న రుణానికి వడ్డీ చెల్లించుకుంటే వారికి 7% పర్సెంట్ నుంచి 3%పర్సెంట్ మళ్లీ రైతుల ఖాతాలోకి వెళుతుంది రైతులకు మంచి సివిల్స్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఏ స్కీమ్స్ రైతులకు చేరే విధంగా బ్యాంకు కూడా వారికి సహకరిస్తుందని బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ అకౌంటెంట్ సింహాచలం బ్యాంక్ స్టాఫ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమయానికి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ - రక్తదానం ప్రాణదానం. యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వెంకటరమణ అనే వ్యక్తి ఆపరేషన్ కోసం సుధా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడంతో అతనికి బ్లడ్ చాలా తక్కువగా ఉంది వెంటనే అతనికి బి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్ సంప్రదించగా వెంటనే మానవత్వంతో స్పందించి రక్తం ఇప్పించడం జరిగింది. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుబ్బూరు నవీన్, ఫౌండేషన్ మెంబర్ బాలకృష్ణ, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జూపల్లి కృష్ణారావువి ప్రగల్భాలు

(మొదటి పేజీ తరువాయి)

కోయిలసాగర్ ద్వారా 40 వేలు కొడంగల్ లిఫ్ట్ కాకుండా 6 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వొచ్చు అని అన్నారు.ప్రభుత్వ అసమర్థవల్ల ఇ వరద నీళ్లు లేకపోతే యాసంగి కి నీళ్లు ఉండవు అని విమర్శించారు. పక్క నియోజకవర్గం లో ఫోటోలు పెట్టుకునే సంబరం తప్ప జూపల్లికి ప్రజలకు మంచి ఆలోచన చేయాలన్న ఆలోచన లేదు అని అన్నారు. ఉత్తమ్ కుమార్ ఉత్తిత్తి మాటలు.గతంలో జూపల్లియే చెప్పాడు 1984 నుండి 2004 కల్వకుర్తి పథకం మీద కేవలం 12 కోట్లు ఖర్చు పెట్టారు అని బి ఆర్ ఎస్ లో ఉన్నప్పుడు 100 సార్లు మాట్లాడారు.కె.సి.ఆర్, హరీష్ రావు వల్లనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లు ఇచ్చారాని ఎన్నో సార్లు చెప్పావు. కానీ ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని ఇస్తే రాజీనామా చేస్తావు అన్నారు కదా రాజీనామా మీ విజ్ఞత కు వదిలిపెడుతున్నాం అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో ఉండి మంత్రి పదవులు అనుభవించినప్పుడు తెలియదా అప్పుడు ఎందుకు రాజీనామా చేయలేక పోయావు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వెళ్లి మంత్రి పదవి వచ్చిన తరువాత ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని చెప్పడానికి సిగ్గు అనిపిస్తలేదా... అని ఘాటుగా విమర్శించారు. 2016 లో అప్పటి నీటి పారుదల శాఖమంత్రి హరీష్ రావు వచ్చినప్పుడు అప్పటి మంత్రి జూపల్లి మాట్లాడిన వీడియో గౌరవ నిరంజన్ రెడ్డి చూయించారు. గత ప్రభుత్వం హయాంలో పాలమూర్ పంటలకు నీళ్లు అందిచలేకపోవడం వల్ల పంటలు పండక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న మీరు కాంగ్రెస్ లో ఉంటే పని జరిగినట్లు లేకపోతే వేరే పార్టీ లో ఉంటే పనులు కానట్లు మాట్లాడడం అంటే కొంచెమైన ఇంగితం ఉండాలి కదా..అని అన్నారు.జొన్నలగడ్డ రిజర్వాయర్ వద్ద అప్పటి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడిన వీడియోతో అది గత పాలకులు నీళ్లు ఇవ్వలేదు అని ప్రస్తుతం చెబుతున్నారు కదా,గత ప్రభుత్వంలో మంత్రిగా వెలగబెట్టిన మీరు అసమర్తులు అన్నట్లా అని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో 2014 కన్నా ముందు కేవలం 4 టి ఎం సి లు ఇచ్చారని అదే కె సి ఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంవత్సరంకు 40 టి ఎంసిల నీళ్లను ఎత్తిపోయడం జరిగింది. రికార్డ్ ఉంటుంది. ఒక్క ఎకరాకు నీళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తే తాను రాజీనామా చేస్తానని చెప్పారు మేము రాజీనామా చేయమని చెప్పము మీకుసిగ్గు అనిపిస్తే మీరు రాజీనామా చేయండి. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం.పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు ఎంత మేలు చేసాము అన్నది ముఖ్యం.మంత్రి గా నీవు ఉన్నప్పుడు నేను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఉండి అందరు కలికి కదా పని చేసి నీళ్లు ఇచ్చాము కదా పార్టీ మారితే నిజాలు అబద్దాలు మాట్లాడితే ఎలా.. కల్వకుర్తి ఎత్తిపోతుల పథకం లో వనపర్తి నియోజకవర్గం లేదు అయిన ఒప్పించి నీళ్ళు తెచ్చామని అన్నారు. గొంతులు తెగిన పరవాలేదు అని తెలంగాణ కోసం కొట్లాడినం అని చోట మోట నాయకులు తో మాట్లాడితే ఎక్కడ ఎవరు బెదరారు అని అన్నారు. కెఎల్ఐ కింద అదనపు రిజర్వాయర్ మీద దృష్టి పెట్టండి, పాలమూర్ రంగారెడ్డి ను నీటి పారుదల శాఖ మంత్రి సందర్శించకుండా ఎదో మాట్లాడుతారు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఎందులో ఉన్నాడో తెలియని ఎమ్మెల్యే లు అందరు కలిసి పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతుల పథకం టన్నెల్, రిజర్వాయర్ లను పరిశీలన చేయండి ఎంచేస్తే ప్రజలకు నీళ్లు ఎలా అందించాలో ఆలోచన చేయకుండా నీళ్లు అడిగితే బట్టలు ఉడగొడుతాం అంటారు పాలన చేస్తున్నారా లేక రౌడీ ఇజం చేస్తున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆదాయం ఎంత అప్పు ఎంత అని వనరులు ఎట్లా పెంచుకోవాలని చూసుకున్నాక ఎన్నికల హామీలు ఇవ్వాలి నోటికి వచ్చినట్లు హామీలు ఇవ్వకూడదని హితవు పలికారు. కల్వకుర్తి పథకంలో ముఖ్యమంత్రి ని ఒప్పిచి పెంచుకున్నాము కాబట్టి ఇప్పటికే ఆంధ్ర వాళ్లు ఏడుస్తున్నారు. ఈ సమావేశములో బి.లక్ష్మయ్య, వాకిటి.శ్రీధర్, కురుమూర్తి యాదవ్, కృష్ణానాయక్, ఎద్దుల. కరుణశ్రీ, వనం. రాములు, విజయ్కుమార్ , పృథ్విరాజ్, జగనాథ్నాయుడు, తిరుపతయ్య, బాలరాజు, నందిమల్ల. అశోక్, మాణిక్యం, చంద్రశేఖర్ నాయక్, జాత్రూ నాయక్, రాజశేఖర్, దిలీప్ రెడ్డి, మతీన్, చిట్యాల. రాము, సునీల్ వాల్మీకి ,రమేష్, మంద. రాము పాల్గొన్నారు

## అల్లు అర్జున్ పై కఠిన చర్యలు తీసుకోండి

**- ఢిల్లీలో జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్‌కు రాచాల యుగంధర్ గౌడ్ ఫిర్యాధు**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** హీరో అల్లు అర్జున్ నిర్లక్ష్యం మరియు దుష్ప్రవర్తన కారణంగా బాలల హక్కులతో పాటు వారి సంక్షేమం ప్రమాదంలో పడిందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ కు బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు సోమవారం న్యూఢిల్లీ జనపథ్ లోని ఎన్‌సిపిసిఆర్ కార్యాలయంలో సభ్య కార్యదర్శిని కలిసి సంధ్య థియేటర్ ఘటనపై ఫిర్యాధు చేశారు. తెలంగాణ భవన్లో మీడియా రాచాల మాట్లాడారు.డిసెంబర్ 4, 2024న హైదరాబాద్‌లోని సంధ్యా థియేటర్‌లో జరిగిన పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ యాజమాన్యం, చిత్ర యూనిట్ తీవ్ర నిర్లక్ష్యం మరియు హీరో దుష్ప్రవర్తన కారణంగా ఒక మహిళ చనిపోవడంతో పాటు ఆమె 8 ఏళ్ల కుమారుడు మాస్టర్ శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడ్డారని అవేదన వ్యక్తం చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ ఆందోళనల కారణంగా అటువంటి సందర్శనలకు వ్యతిరేకంగా పోలీసు ముందస్తు హెచ్చరిక హెచ్చరించినప్ప టికీ నటుడు అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌ని సందర్శించడంతో అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు.థియేటర్ మేనేజ్‌మెంట్ తగిన భద్రతను కల్పించడంలో, ప్రేక్షకుల కదలికలను నియంత్రించడంలో తగిన అత్యవసర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైందని, ఇది తొక్కిసలాటకు దారి తీసిందన్నారు. మృతురాలు మొగుడంపల్లి రేవతి 8 ఏళ్ల కుమారుడు మాస్టర్ శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని కిమ్స్ కడిల్స్ హాస్పిటల్‌లో మెకానికల్ వెంటిలేషన్‌లో ఉన్నాడని, తీవ్రమైన హైపోక్సియా, మెదడు దెబ్బతినడంతో అతని మనుగడపై తీవ్రమైన ఆందోళనలను పెంచుతుందన్నారు. ఈ సంఘటన భారత రాజ్యాంగం మరియు బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ కింద హామీ ఇవ్వబడిన జీవితం మరియు భద్రత హక్కు,ఆరోగ్య హక్కు మరియు హాని నుండి రక్షణ హక్కుల ఉల్లంఘనకు ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ విషాద సంఘటన బహిరంగ కార్యక్రమాల సమయంలో బాలల హక్కులు మరియు భద్రతను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందని, మాస్టర్ శ్రీ తేజ్ మరియు అతని కుటుంబానికి న్యాయం జరిగేలా మరియు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేలా గౌరవనీయమైన కమిషన్ జోక్యం చేసుకోవాలని అభ్యర్థించారు. బిసి పొలిటికల్ జెఏసి నాయకులు ఆనంతుల రామ్మూర్తి గౌడ్, బడేసాబ్,రాఘవేందర్ గౌడ్, మహేందర్ నాయుడు, గౌతమ్ శంకర్ గౌడ్,దేవర శివ పాల్గొన్నారు.

## నేల స్వభావాన్ని బట్టి పంట సాగు చేయాలి - జిల్లా సహాయ సంచాలకులు టి వాసు

**- ప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రైతులు నేల స్వభావాన్ని బట్టి పంటలు సాగు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు టి వాసు అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసుపల్లి క్లస్టర్ రైతు వేదిక నందు రైతులకు, ఎరువుల వ్యాపారం చేసే డీలర్ల అందరికీ నాగర్ కర్నూల్ డివిజన్ స్థాయి అవగాహన సమావేశం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు టి వాసు పాల్గొని మాట్లాడుతూ డి ఏ పి ఎరువుల వాడకానికి ప్రత్యామ్నాయంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకం పైన రైతులకు అవగాహన కనిపించారు. చౌడు నెలల శాతం ఎక్కువగా ఉన్నందున రైతులు నేల స్వభావాన్ని బట్టి పంటలు అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై కీలకమైన విషయాలను వివరించారు. రైతులు పంటలకు అనుగుణంగా మైక్రో న్యూట్రియన్ట్స్ అదే విధంగా బయో ఫెర్టిలైజర్స్ ను, జీవన ఎరువులను వాడుకుని పంటల సాగును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రస్తుత పంటల చీడపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, డైరెక్టర్ వి రాజ మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నర్మద, వ్యవసాయ విస్తరణాధికారులు నవీన్ కుమార్, సంతోష్ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాజామైనొద్దిన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణా ఉద్యమ కారుడు,బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉద్యమంలో కీలక భూమిక పోషించిన,నవాబుపేట్ మండల పరిషత్తు మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజా మైనొద్దిన్ మొన్న ఆదివారం అనారోగ్యంతో మరణించారు.నిన్న సోమవారం యన్మన్ గండ్లలో అయన కుటుంబాన్ని లక్ష్మారెడ్డి పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాజా మైనొద్దిన్ మరణం పార్టీకి తీరని లోటని, ఖాజామైనొద్దిన్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. లక్ష్మారెడ్డి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడేమోని నరసింహులు, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ కర్రోళ్ల శ్రీనివాస్,మాజీ ఏఎంసి చైర్మన్ మెండే లక్ష్మయ్య,బిఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**గండీడ్ మేజర్ న్యూస్:** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి బోరు కృష్ణయ్య అన్నారు. సోమవారం చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాలలో మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28,29,30 తేదీలలో నల్గొండ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,ఎంఈఓ జనార్ధన్,చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ దేవి,టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బోరు కృష్ణయ్య,ఆడిట్ కమిటీ కన్వీనర్ కే.వెంకటయ్య,బి. మల్లేష్,కే.సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ మల్టీ వర్కర్లకు దుస్తులు పంపిణీ

### - మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వగ్గుల, విన్సెంట్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో ఈనెల 25న జరగబోయే క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వగ్గుల విన్సెంట్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ మల్టీ వర్కర్స్ కు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ ఎల్లయ్య హాజరై దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ యువకుడైన విన్సెంట్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తు గ్రామ పంచాయతీ మల్టీవర్కర్స్‌కు దుస్తులు పంపిణీ చేయడం కొనియడాదగినది. మనందరికీ ఆదర్శం ఈ సేవ కార్యక్రమం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ మహేష్ ఉంద్యాల కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ ఎండి, మొయిన్ వైస్ ప్రసిడెంట్ బాబు సెక్రెటరీ వి, జేమ్స్ మాజీ ఎంపిటిసి, నెల్సన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం, పటేల్ సత్తశీలరెడ్డి మాజీ సింగల్ విండో చేర్మెన్ జైపాల్ రెడ్డి ఫైనాన్స్ శీను గౌడ్ బి, బాలరాజ్ శ్రీకాంత్ రాజ్ తిరుపతి రవి బి.ఐ, ప్రవీణ్ జిఎంఆర్ యువసేన నాయకులు రాజు నాయక్ కవిరాజ్ సైసు బి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుని సమస్య పరిష్కారం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తన ఇద్దరు కుమారులు తన బాగోగులు పట్టించు కోవడం లేదని ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న వయో వృద్ధుడు సాయన్న సమస్య కు అధికారులు స్పందించి న్యాయం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం టి.డి.గుట్టలో నివాసం ఉంటున్న 78 సం. ల వయో వృద్ధుడు సాయన్న తన ఇద్దరు కుమారులు శేఖరయ్య,శివ రాములు తనను తన భార్య చెన్నమ్మను తన సరిగా చూసుకో వటం లేదని 20 రోజుల క్రితం ప్రజావాణిలో వయో వృద్ధుల సంరక్షణ,పోషణ చట్టం కింద ఫిర్యాదు చేస్తూ తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ దరఖాస్తు పై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అర్.డి. ఓ కు తగు చర్య తీసుకోవాలని సూచించారు. వృద్ధుని ఫిర్యాదుపై స్పందించిన మహబూబ్‌నగర్ అర్.డి.ఓ.నవీన్ వృద్ధుని ఇద్దరు కుమారులకు వృద్ధుల సంరక్షణ ,పోషణ చట్టం క్రింద ఈనెల 5న నోటీస్ జారీ చేస్తూ ఈనెల 28న అర్.డి.ఓ ట్రిబ్యునల్, అర్.డి.ఓ కార్యాలయంకు హాజరు కావాలని ఆనోటీస్‌లో పేర్కొన్నారు. నోటీస్‌అందుకున్న ఇద్దరు కుమారులు తన తండ్రి సాయన్న బాగోగులు చూసుకుంటామని రాజీ కొచ్చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం కు వచ్చిన వయో వృద్ధుడు సాయన్న జిల్లా కలెక్టర్,అర్.డి. ఓ కు కృతజ్ఞతలు తెలుపుతూ తాను ఇచ్చిన ఫిర్యాదును వాపసు తీసుకున్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ బయో సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు కూర శివరాములు తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.మండల స్థాయిలో తెలుగు విభాగంలో జిల్లా పరిషత్ బాలుర విద్యార్థిని కావేరి ప్రథమ స్థానము,ముశ్రీఫా ఉన్నత పాఠశాల విద్యార్థిని శివలీల ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ పరీక్షలలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని అన్నారు. సునీత, రవీందర్, శ్రీనివాస్,శకుంతల,ప్రవీణ్,రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనులకు దుప్పట్లు వితరణ

### - పిల్లలకు పుస్తకాలు, కాస్మెటిక్ వస్తువులు పంపిణీ - చెంచుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్





**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనా నికి దూరంగా అడవుల్లోని చెంచుపెంట లు, గూడాలలో నివసించే చెంచు గిరిజనుల సమగ్ర అభివృద్ధికి నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నల్లమల వాసి జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకృషి చేస్తున్నారని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివా స్ రాథోడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలో గల నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీరంగాపు రంలో చెంచు గిరిజనులకు దుప్పట్లను, ఎర్ర పెంటలో చెంచు గిరిజన విద్యార్థులకు చదువు కోవడానికి అవసరమైన వస్తువులతో పాటు కాస్మోటిక్ వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీరంగాపురంలో 130 మంది చెంచు గిరిజనులకు దుప్పట్లు, ఎర్ర పెంటలో పిల్లలకు విద్యా, వైద్యానికి సంబంధించిన వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్నిరంగాలలో వెనుకబడి ఉన్న చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.చెంచుపెంటల్లో నెలకొన్న సమస్యలను సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతూ మౌలిక వసతులను కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరచుకొని చెంచులు అభివృద్ధి పథంలోకి రావాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో చెంచు గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తున్నట్టు తెలిపారు. ఎర్ర పెంటలో ఆయన మాట్లాడుతూ వెనుకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని అందుకోసమే విద్యాభివృద్ధికి చేయూతనిస్తున్నట్లు తెలిపారు. డా.వంశీకృష్ణ సహకారంతో నల్లమల ప్రాంతంలో సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి అభివృద్ధి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అందుకోసం పిల్లలను చదివించాలన్నారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తున్నదని తెలిపారు.పలువురు చెంచు గిరిజనులు మాట్లాడుతూ గతకొన్నెళ్ళుగా మండలంలోని వివిధ గ్రామాలలో ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటూ సామాజిక దృక్పథంతో పలు సేవా,అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న దారారం గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్రం రాజు వెంకటయ్య గౌడ్, వెంకటాచారి, అచ్యుతా రెడ్డి, జగదీష్, వెంకటరాజు, భాష, లింగస్వామి, కృష్ణ, గోవర్ధన్ చారి, రామచందర్, నిరంజన్, మహేష్, సత్యం, భాస్కర్, శంకర్, గణపతి, దేవేందర్ చారి, రాజు, ప్రకాష్, సంతోష్, రామకృష్ణ, భాస్కర్ గంజి, చంద్రయ్య, లక్ష్మయ్య, శివ గౌడ్, బిట్టు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖానాపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా బీసీ గ్రామ కమిటీ ఎన్నిక

### - జ్యోతిరావు పూలే చైతన్య కమిటీ మండల నాయకులు రాజేందర్ గౌడ్ వెంకటస్వామి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బీసీల చైతన్యం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జ్యోతిరావు పూలే చైతన్య కమిటీ మండల నాయకులు రాజేందర్ గౌడ్ వెంకటస్వామిలు పిలుపునిచ్చారు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ లో భాగంగా గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు ఇందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలు ఉండేలా బీసీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు బీసీలు చైతన్యమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షులుగా వంగర రామన్ గౌడు ఉపాధ్యక్షులుగా గార్లపాటి రవి గౌడ్ ఎడ్ల బాలయ్య బుగ్గని శ్రీను ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల శ్రీశైలం కోశాధికారి అతినారపు ఆంజనేయులు సహాయ కార్యదర్శిలు వంగా ఆంజనేయులు గౌడ్ సునాయిల ఆంజనేయులు సుంకరి మాసయ్య గౌరవ సలహాదారులుగా జగన్ కోటయ్య అతినాలకు నారాయణ బుగ్గని భాష సోషల్ మీడియా ప్రతినిధులుగా మస్కూరి సాయికృష్ణ విద్య పులేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బంగారి పర్వతాలు కుమ్మరి రఘుబాబు వేముల సత్య శిలాసాగర్ శ్రీశైలం మస్కూరి బంగారయ్య జగ్గం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## 28 నుండి 30 వరకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలు - గోడపత్రిక ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణయ్య



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు జరగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను సోమవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని ధర్మాపూర్, మణికొండ, ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కృష్ణయ్య ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలు నల్గొండ పట్టణంలో జరగనున్నాయన్నారు. మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని, సభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ పాల్గొని వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారని తెలిపారు.సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నామని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అక్తర్ హుస్సేన్, అంజిలయ్య, జిల్లా సాంస్కృతిక జిల్లా కన్వీనర్ ఇవి శర్మ,మండల ఉపాధ్యక్షులు శాంతాబాయి,మండల కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆఫీస్ ఎదుట బీజేపీ ధర్నా



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రము నుంచి ఉంధ్యాల వరకు 5కిలోమీటర్ల 200 వందల మీటర్ల పిఆర్ రోడ్డు పీఎం జిఎస్ వై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద మంజూరు అయ్యి మూడు సంవత్సరాలు అయినా కూడా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు.3 కోట్ల యాభై లక్షలు నిధులు మంజూరి జరిగిన ఈ రోడ్డు 2021 సంవత్సరం లో ప్రారంభం జరిగి 2023 లో పనులు కంప్లీట్ కావాలని అగ్రిమెంట్ ఉన్న కూడా అధికారుల నిర్లక్ష్యం కాంట్రక్టర్ నిర్లక్ష్యం వలన ఇంకా కిలోమీటరు న్నరా రోడ్డు డ్యామేజ్ ప్యాచ్ లు మిగిలి ఉన్నాయి.ఈ సారి కురుమూర్తి జాతరకు వచ్చే వేలాది మంది భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. సీసీ కుంట మండల కేంద్రము కు అనేక ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కావున పెండింగ్ లో ఉన్న రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీసీ కుంట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం బీజేపీ ఆద్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది. తహశీల్దార్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఏఈ తో ఫోన్ ద్వారా మాట్లాడం జరిగింది. జనవరిలో పనులు ప్రారంభిస్తాం అనీ చెప్పడం తో ధర్నా కార్యక్రమం ముగ్గించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబి రాజు,అసెంబ్లీ కన్వీనర్ రమేష్,మండల అధ్యక్షుడు దశరథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాము, జిల్లా కార్య వర్గ సభ్యులు రాములు, నంబి శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శి నరేందర్, మహేష్ ,మండల ఉపాధ్యక్షుడు, బాలచందర్ శెట్టి రుతు కుమార్, మహేందర్ యాదవ్, నరేష్ , దినేష్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన నల్లమల క్రీడాకారిణి మధుప్రియ



**పదర, మేజర్‌న్యూస్:** నల్లమలలోతట్టు ప్రాంతంలోని పదర మండల కేంద్రానికి చెంది చెందిన బినమోని బిక్షపతి, వెంకటమ్మల కుమార్తె మధుప్రియ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగిన 10వ తెలంగాణ క్రాస్ కంట్రీ శాంపిన షిప్ పోటీలో మధుప్రియ రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో రజిత పథకం సాధించి జాతీయస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైనట్లు నిర్వాకులు తెలిపారు, మధుప్రియ ప్రస్తుతం కొల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుచున్నది, నల్గొండ జిల్లా డిండి మండలం సాంఘిక సంక్షేమం క్రీడా అకాడమీలో అథ్లెటిక్స్ కోచ్ పరశురాముడు వద్ద శిక్షణ పొందుతున్నది, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నానని మధుప్రియ తెలిపారు, తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అడ్వైజర్ ఎంపీ జితేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నారు, జాతీయస్థాయి అథ్లెటిక్స్ కు మధుప్రియ ఎంపిక కావడం పట్ల జాతీయస్థాయి క్రీడాకారులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమాజసేవలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరం

### - శీతకాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలో వీసీ శ్రీనివాస్




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూర్ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో అతిధి గృహ పరిసర ప్రాంతాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 9 ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. ఈ కార్యక్రమం కు ఉపకులపతి ముఖ్య అతిధి గా హాజరై, జాతీయ సేవా పథకం ద్వారా సమాజ సేవ చేయవచ్చునని, నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, మొదలగు లక్షణాలు పెంపొందించుకోవచ్చునని, అల్లిపూర్ గ్రామంలో ఆరోగ్య సర్వే చేయడం అభినందనీయమని, వాలంటీర్స్ సామాజిక రుగ్మతలను రూపుమాపాలని అన్నారు.రిజిస్ట్రార్ చెన్నప్ప మాట్లాడుతూ బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు మొదలగు విషయాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో ఓ ఎస్ డి మధుసూదన్ రెడ్డి ,ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.ప్రవీణ ,చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్ ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య , ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్ కుమార్ ,ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ నాగసుధ ,అధ్యాపకులు డాక్టర్ జావిద్ ఖాన్ డాక్టర్ అరుంధతి,వాలంటీర్స్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీస్ అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికులకు 18000 వేల వేతనం నిర్ణయించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 27 28 తేదీల్లో సమ్మె నోటీసును సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్ విజయేంద్ర బోయి, డిపిఓ పార్థసారథిలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ నాయకులు కురుమూర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత, 40 ఏళ్లుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను గడుపుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల వేతనం అమలు పరచాలని, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ ,గ్రాటివిటీ, పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని ,ఐడెంటి కార్డులు ప్రమాద బీమా సౌకర్యం, ఎనిమిది గంటల పని విధాన అమలు చేయాలని, వారాంతపు సెలవులు, వాటిని తక్షణం అమలు పరచాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావుతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (142) దరఖాస్తులు రాగా రెవెన్యూ,మున్సిపాలిటీ, పంచాయతీ, పించన్‌లు ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని సూచించారు. మండలాలు, మున్సిపాలిటీల వారీగా సర్వే వివరాలను సమీక్షించి సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఎన్యుమరేటర్ లను అదనంగా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఎం.పి.డి. ఓ.లు,తహాశీల్దార్ లు,మండల ప్రత్యేక అధికారులు సర్వే ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డి.అర్.డి. ఓ నర్సింహులు,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,అర్.డి. ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమిషాను బర్తరఫ్ చేసే వరకు కాంగ్రెస్ పోరాటం

### - దేశంలో రెండు సిద్దాంతాల మధ్య ఘర్షణ - మీడియా సమావేశంలో ఏఐసిసి నేత డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ పట్ల అనుచిత వాక్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిషాను బర్తరఫ్ చేసే వరకు పోరాడుతాము అని ఏఐసిసి ప్రత్యేక అహ్వానితులు డా॥ చల్లా వంశిచంద్‌రెడ్డి అన్నారు. సోమవారం మధ్యహ్నాం మహబూబ్ నగర్ డీసీసీ కార్యాలయంలో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా చల్లా మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ రోజు మీడియా సమావేశం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనురూద్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, జహీర్ అక్తర్, అజుమత్ అలీ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో రెండు దురదృష్టకర అంశాలు చోటు చేసుకోవడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజానీకం మొత్తం రాహుల్ భారత్ ఝోడో యాత్రకు మద్దతుగా నిలిచింది. అని తెలిపారు. దేశంలో రెండు సిద్ధాంతాల మధ్యన సంఘర్షణ జరుగుతోంది. ఒకటి భాజపా పెత్తం దార్ల కు దేశాన్ని కట్టబెట్టాలనేదయితే, రెండోది కాంగ్రెస్ పార్టీ సమ న్యాయ సిద్ధాంతం అని పేర్కొన్నారు. రాహుల్ పోరాటాన్ని చూసి భయపడ్డ భాజపా రాహుల్ పై దాడికి తెగబడ్డది...ఆ క్రమంలోనే రాహుల్ సభ్యత్వాన్ని కూడా రద్దు చేశారు అని గుర్తు చేశారు. అంబేద్కర్ విరచిత రాజ్యాంగాన్ని రాహుల్ పతాక స్థాయికి తీసుకెళ్తుంటే భారత హెూం మంత్రి అమిత్ షా బాబా సాహెబ్ ను ఉద్దేశిస్తూ అవమానకరంగా మాట్లాడటం విచారకరం అన్నారు. అమిత్ షా భారత ప్రజానికానికి వెంటనే క్షమాపణ చెప్పాలి ఆయన తన పదవికి వెంటనే రాజీనామా చేయాలి. అమిత్ షా ను మోడీ వెంటనే బర్తరఫ్ చేయని పక్షంలో ఆయన్ని కూడా అంబేద్కర్ ను మోడీ కూడా అవమానించినట్లు భావించాల్సి వస్తుంది. అమిత్ షా ను హెూం మంత్రి పదవి నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది. మహబూబ్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరీ అనిత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఫయాజ్ అంజద్ పాల్గొన్నారు.

## గ్యాస్ యజమాని, సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పిర్యాదు





**నారాయణపేట మేజర్ న్యూస్:** మద్దూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు హెచ్.పీ గ్యాస్ గోదాంలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు, మరియు గాయపడ్డ వారికి 25 లక్షలా నష్ట పరిహారం చెల్లించాలని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ ,ఆంజిలయ్య గౌడ్, బాల్ రామ్ నేతృత్వంలో కలెక్టరేట్ ఎఓ జయ సుధ కి సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు. గ్యాస్ ఏజెన్సీ యజమాని అక్రమ వ్యాపారంలో భాగంగా కార్మికుడు బలి అయ్యాడని పిర్యాది చేసారు . సివిల్ సప్లై జిల్లా అధికారి నిర్లక్ష్యం కారణం కూడ ఈ సంఘటనకు తోడైందన్నారు. కార్మికుడు చనిపోవడం మరో ఇద్దరు కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారని తెలిపారు . వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, కనకప్ప ,మహేష్ ,ఎం దస్తప్ప రాములు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వా నేనా అన్నట్లు తలపడిన వాలీబాల్ జట్లు..



**కోస్గి మేజర్ న్యూస్:** రెండవ రోజు కొనసాగుతున్న జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలు ఉత్కంఠ భరితంగా కొనసాగతున్నాయి. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ప్రేక్షకులతో కళాకలాడింది. కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాతీయ స్థాయి క్రీడా పోటీల ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ పర్యవేక్షిస్తూ పోటీలను రెండవ రోజు ప్రారంభించితదుపరి క్రీడాకారులను పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.మైదానంలో నువ్వా నేనా అన్నట్లు తలపడిన ఆయా రాష్ట్రాల జట్లు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా పోటీలను తిలకించారు.జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్న మ్యాచులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ కొడంగల్ తాలూకా లో మొదటిసారి జరుగుతున్న జాతీయస్థాయి క్రీడల వలన ఈ ప్రాంతానికి జాతీయ స్థాయిలో ఏ ప్రాంతానికి గుర్తింపు వచ్చిందని అన్నారు. మున్ముందు మరిన్ని జాతీయ క్రీడలు ఇలాంటి ప్రాంతాలలో జరగాలని ఆశిస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, ఎంపీడీవో శ్రీధర్, వాలీబాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చెన్న వీరయ్య, నారాయణపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి గొడుగు నరసింహులు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, బాల్రాజ్, రవికుమార్, రామకృష్ణ, శేఖర్ ,రాజేశ్వరి, రాధిక, పర్వీన్,కతలప్ప, రమణ, విష్ణు, రాజశేఖర్, రాజు, జగదీష్ గౌడ్,సాయినాథ్, సెలక్షన్ కమిటీ మెంబర్లు,ఆయా రాష్ట్రాల కోచ్ లు, మేనేజర్లు, క్రీడాకారులు. తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న గట్టు అనిల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గ్రామ భారత్ని నేచర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు పండిస్తున్న ఆదర్శ యువ రైతు గట్టు అనిల్ కు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్థపట్నాయక్ గారి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ రైతు అవార్డు ఇవ్వడం జరిగింది.

## బ్రైట్ స్టార్స్ హై స్కూల్‌లో సీఎం కప్ బాలురుల ఖోఖో

### - క్రీడాకారుల క్యాంపును సందర్శించిన డివైఎస్ఓ బిఎస్ ఆనంద్



**అలంపూర్ మేజర్ న్యూస్:** సోమవారం సాయంత్రం గద్వాల్ జిల్లా ఐజ పట్టణంలోని బ్రైట్ స్టార్ స్కూల్‌లో సీఎం కప్పు బాలురుల ఖోఖో క్యాంపును సందర్శించిన జిల్లా స్పోర్ట్స్ అధికారి బిఎస్ ఆనంద్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులు క్యాంపును సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయిలో మంచి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆనంద్ పిడి జిల్లా ఖోఖో కన్వీనర్ క్యాంపుకు అకామినేషన్ భోజనం వసతి కల్పించిన బ్రైట్‌స్టార్ పాఠశాల కరస్పాండెంట్ జెపి ఎస్తేర్ మేడంని మెమెంటో శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలియజేస్తూ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న సుబ్బన్న పిఈటిను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల కన్వీనర్ బషీర్, పిడి నరసింహ, రాజు పిడి, రఘు పిఈటిలు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న కోటకొండ ఆణిముత్యం



**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలో కోటకొండ గ్రామానికి చెందిన నక్క దస్తప్ప (మాజీ వార్డ్ మెంబర్) తనది సామాన్య వ్యవసాయ కుటుంబం ఉన్న ఊరుని కన్నా వారిని విడిచిపెట్టి బతుకు తెరువుకు హైదరాబాద్ స్థిరపడ్డాడు. అక్కడే ఓ హోటల్ నడుపుకుంటూ కష్టపడుతూ పిల్లల్ని చదివిస్తున్నాడు. పెద్దబ్బాయి అజయ్. కిక్ బాక్సింగ్లో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ పథకం సాధించాడు. చిన్నబ్బాయి అభిషేక్ వాలి వాల్లో జిల్లా స్థాయిలో హైదరాబాద్లో రాణిస్తున్నాడు. ఇప్పుడు అజయ్ మళ్లీ ముంబైలో జరుగుతున్న బిగ్ బాక్సింగ్లో విజయం సాధిస్తూ. ఊరి పేరు జిల్లా పేరు జాతీయస్థాయిలో నిలబెడుతున్నాడని పలువురు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి క్రీడా ఆణిముత్యాలను ప్రభుత్వాలు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలి ప్రోత్సహిస్తే వారిలో నైపుణ్యత అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా పేరు నిలబెడతారని అంటున్నారు. కోటకొండ గ్రామానికి చెందిన అజయ్ కిక్ బాక్సింగ్లో జాతీయస్థాయిలో గత సంవత్సరం బంగారు పతకం (గోల్డ్ మెడల్) రాణించడంతో కోటకొండ గ్రామ ప్రజలు సంతోషిస్తున్నారు.

## కుమారుని జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేసిన తల్లిదండ్రులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెనివట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెనివట్ల గ్రామ వాస్తవ్యులు సంగమ్మ వెంకట్రాములు చారిల కుమారుడు కీర్తిశేషులు శివశంకర్‌చారి ఐదవ వర్ధంతి సందర్భంగా సోమవారము వారి కుటుంబ సభ్యులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలకిష్టప్ప, పాఠశాల ప్రదనోపాధ్యాయులు రాజు నాయక్,గ్రామ మాజీ సర్పంచ్ భవాని శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి జీవితం గణితంతో ముడిపడి ఉంది

### - విశ్రాంత జిల్లా అధికారి విజయ్ కుమార్

### - ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి నిత్యం జీవితం గణిత శాస్త్రంతో ముడిపడి ఉందని విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించి వివిధ రకాలైన గణిత శాస్త్ర పరికరాలను తయారుచేసి గణిత మేళాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి మోహనచార్యులు, కరుణ శ్రీ, శ్రీనివాసులు, మల్లేష్ గౌడ్, భాస్కర్, రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంపై విద్యార్థులకు అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే వ్యవసాయ రంగంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్ సూచించారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో 4, 5 వ తరగతి విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన, గ్రామ సమీపంలోని పంట పొలాలను సందర్శించి వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముకని చాలామంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు. రైతులు పండించే పంటలు , ఆహారం ఉత్పత్తులు వారు పడే శ్రమను ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించేందుకు విద్యార్థులతో పొలంబాట పట్టారని తెలిపారు. విద్యార్థులకు వరినాటు వేసే విధానము, పొలం చదును, అనంతరం వ్యవసాయానికి ఉపయోగించే ఎద్దులు,ఎద్దుల బండ్లు, నాగలి, గుంటుక ,గడపార, చర్నా కోల, ఆధునిక వ్యవసాయ పద్ధతులు ట్రాక్టర్ మొదలకు పనిముట్లను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు స్వయంగా పొలంలో వరి నాట్లు వేశారు. విత్తనాలు చెల్లి వరి నాట్లు నుండి చేతికి పంట ఎలా వస్తుందో విద్యార్థులకి క్లుప్తంగా వివరించమన్నారు. అన్ని రంగాల కంటే వ్యవసాయ రంగం చాలా ముఖ్యమైనదని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయ రంగంపై కూడా అవగాహన అవసరమని పూర్తి స్థాయిలో వివరించి రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 1 నుంచి 5 తరగతి విద్యార్థులు తయారుచేసిన, వృత్తం దీర్ఘ చతురస్రం, త్రిభుజం, కూడిక, తీసివేత పలు గణిత ఆకారాలు ప్రాజెక్ట్ వర్క్ ని ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి, అస్మానిషాత్, వాలంటరీ శ్రావణి, సర్వీస్ పర్సన్స్ సోఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లె వాల్ ఆరోగ్యాన్ని కాపాడాలి

### - అమరచింతలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పంజాబ్ రాష్ట్రంలో కేంద్ర రైతు నేత జగదీత్ సింగ్ దల్లే వాల్ గత 27 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత ఆరోగ్యం క్షీణిస్తుందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆ రైతు నేతలు కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింతలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి. వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ పంజాబ్, హర్యానా సరిహద్దు ప్రాంతంలో నవంబర్ 26 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకపోవడం సిగ్గుచేటుయని విమర్శించారు. 70 ఏళ్ల వయసున్న రైతు నేత గత 27 రోజులుగా నిరాహార దీక్ష చేస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేస్తున్నారని వారు తెలిపారు. రైతు దీక్ష చేపట్టిన ఆ రైతు నేతకు ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించగా ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని వైద్యులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆ రైతు నేతకు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, మోహన్, శంకర్, యువకర్ణ, పెంటన్న, మాసన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ లేక ప్రజలు ఇబ్బందులు

### - క్యాప్స్ కన్స్యూమర్ సొసైటీ అధ్యక్షులు అక్క పోగు ఆడమ్స్



**పాలమూరు మేజర్ న్యూస్:** ధరల నియంత్రణ లేకపోవడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని క్యాప్స్ కన్స్యూమర్ సొసైటీ ( కన్స్యూమర్ అవేర్నెస్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు అక్క పోగు ఆడమ్స్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారుల నిత్యవసర ధరల పెరుగుదలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగదారుల చట్టాల అమలులో చూపినంత శ్రద్ధ ధరల నియంత్రణలో చూపించడం లేదన్నారు. నిత్యవసర సరుకుల విషయంలో పాలకులు ప్రత్యేక అజమాయిషీ చేయడం లేదన్నారు. డబ్బు సంపాదన పెరుగుతున్న మార్కెట్ ధరల ముందు ఓడిపోక తప్పడం లేదన్నారు. ధరల పెరుగుదల వల్ల కనీస అవసరాలకోసం అప్పులు చేసి ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వస్తు సేవల ఉత్పత్తిగాను ఆయా సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సదుపాయాలు వనరులు సమకూర్చుతున్నందున ధరల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ముఖ్యంగా వైద్య విద్యాసంస్థల సేవల విషయంలో ధరల నియంత్రణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏడాదిలో మూడు నాలుగు సార్లు ధరలు పెరగడంతో సామాన్య మానవుడి జీవనంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. వినియోగదారులతో పన్ను వసూలు చేస్తూ వినియోగదారుడు కొన్న వస్తువులకు రసీదు ఇవ్వకపోవడం వల్ల అకౌంటబిలిటీ ప్రశ్నార్థకమయిందని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వస్తు సేవల విషయంలో ప్రత్యేకంగా నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సేరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించాలి : జితేందర్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి కి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు క్రీడాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి సోమవారం వినతి పత్రం అందజేశారు. అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రంలో మినీ స్టేడియంలను నిర్మించాలని అలాగే క్రీడాభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయించాలని ఢిల్లీ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి మరియు ప్రభుత్వ సలహాదారు క్రీడా వ్యవహారాలు తెలంగాణ ఒలంపిక్ సంఘం అధ్యక్షులు జితేందర్ రెడ్డి ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , సోమవారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అల్లంపూర్ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో క్రీడాకారులు ఉన్న సరైన క్రీడా ప్రాంగణాలు,సౌకర్యాలు లేని కారణంగా క్రీడలకు దూరం అవుతున్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న సీఎం కప్పు క్రీడా పోటీలు, ఇతర పోటీలలో విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్స్ తీసుకుని రావడం జరుగుతున్నది. కావున నిధులు కేటాయించి అల్లంపూర్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే విజయుడు ,ఢిల్లీ అధికార ప్రతినిధిని కోరారు. స్పందించిన ఢిల్లీ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి , సానుకూలంగా స్పందించి అల్లంపూర్ క్రీడాభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం .శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న సంగబండ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ మహిళల షూటింగ్ బాల్ ఎంపికలో గురుకుల పాఠశాల బాలికలు పాల్గొని, చక్కని క్రీడా మెలకువలను, ప్రతిభను చాటి ,రాష్ట్రస్థాయి మహిళల షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన సంగంబండ గురుకుల పాఠశాల బాలికలు వైష్ణవి, నవ్య శ్రీ, కౌసల్య, అరుణ, రేణుక, మేఘ వర్ష ,మనిషా ,భవిత , కవిత, తేజస్విని, మేఘన, ఐశ్వర్య, జట్టు కోచ్ గా పి ఈ టి శ్రీలత, రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ మహిళా క్రీడలకు ఎంపికైనట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలను, జిల్లా జట్టు కోచిగా ఎంపికైన పి ఈ టి శ్రీలతను పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు ఈ నెల 24 నుండి 26 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు.

## ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధానమంత్రి బహుభాషా కోవిదుడు స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను సోమవారం అడ్డాకుల మండల పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళిఅర్పించారు.పీవీ నరసింహారావు దేశానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండాజగదీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, దేవరకద్ర మైనార్టీసెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, భీమన్నయాదవ్‌లు పాల్గొన్నారు.

### బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ప్రధాని పీవీ నరసింహారావు

***– గొప్ప ఆర్థిక సంస్కర్త – వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి***

***– మాజీ ప్రధాని పివికి వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులు***



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞశాలి దివంగత నేత పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది పీవీ నరసింహారావు దేశానికి ఆయన చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు సంస్కరణలతో సంక్షోభ కళాని జయించి దేశాన్ని ముందుకు నడిపించిన పాలన సమర్థులు పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశగతిని మార్చాయి కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి దేశ ప్రధానమంత్రిగా నియమించింది అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు బీజం వేసిన వ్యక్తి పీవీ నరసింహారావు

**– జనంపల్లి శశికళా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్**



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సరళీకృత ఆర్థిక విధానాలతో సంస్కరణలకు బీజం వేసిన వ్యక్తి భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని రంగారెడ్డిగూడ మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాతృ మూర్తి జనంపల్లి శశికళా రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు పీవీ నరసింహారావు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. సంస్కరణలకు బీజం వేసి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చిన దార్శనికుడిగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి యాదయ్య, గోవర్ధన్ రెడ్డి, నజీర్ బేగ్, గోనెల రమేష్, శంకరయ్య, కాంగ్రెస్ జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు కాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, ఇస్తారయ్య, వెంకీ, వీరేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివేకనంద యూత్ సొసైటీ నూతన కమిటీ ఎంపిక



**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక అలంపూర్ మండల కేంద్రం లోని వివేకానంద కార్యాలయం లో నూతన సంవత్సరం 2025 అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక కొరకు సోమవారం జరిగిన సమావేశంలో ఈసీ మెంబర్లు సభ్యుల అభిప్రాయంతో అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు బుజ్జి యాదవ్ (వెంకటేశ్వర్లు), ఉపాధ్యక్షురాలు కామాక్షి, ప్రధాన కార్యదర్శి ఎం.బి.సంజీవ నాయుడు , సంయుక్త కార్యదర్శి కరుణిందర్, కోశాధికారి ముస్తఫా , ప్రచార కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు పోలీస్ చిన్నయ్య, గౌరవ సలహాదారులు నాగమల్లయ్య, హనుమంతరావు, యూత్ సొసైటీ అడ్వైజర్ కమిటీ బిసన్న, సర్వేశ్వర్, కామాక్షి లీగల్ అడ్వైజర్స్ ,నాగరాజు యాదవ్ (అడ్వకేట్),,వెంకటేష్ (అడ్వకేట్) తదితరులను ఎన్నుకోవడం జరిగిందని వివేకానంద యూత్ సభ్యులు తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6 వ విద్య, వైజ్ఞానిక మహాసభలను, నల్లగొండలో విజయవంతం చేయండి

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించిన మండల విద్యాధికారి వి. సుధాకర్**



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికలను మండల విద్యాధికారి వి. సుధాకర్ ,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సి. వెంకటయ్య, కె. రమేష్ సోమవారం మహాసభల పోస్టర్లు జిల్లా పరిషత్ హై స్కూల్ మిడ్జిల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సి. వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కె. రమేష్ మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28 ,29 ,30 తేదీలలో జరుగుతున్నాయని ఇట్టి మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్ ,కోట్యా, మోహన్ రెడ్డి,వెంకట రెడ్డి,శ్రీనివాసులు ,కృష్ణయ్య ,సరస్వతి,మేఘమాల ,సౌందర్య అరుణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలి

### -వేపూర్ రాములు బిఆర్ఎస్.మండల అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కొనసాగుతున్నది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు పోరాటానికి సిద్ధం కావాలనీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వేపూర్ రాములు ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ అడ్డగోలుగా వాగ్దానాలు చేసి రైతులను ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇంతవరకు పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు.అలాగే రైతు బందు బి ఆర్ ఎస్ ప్రభుత్వం రెండు పంటలకు ఎకరాకు 5 వేల రూపాయలు రైతు బందు వేసి రైతులకు పంట పెట్టుబడి అందించిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకు రైతు భరోసా ఇస్తామన్న 7500 ఇంతవరకు ఒక్క పైసా ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని అన్నారు. బి ఆర్ ఎస్ పోరాట ఫలితంగా దిగి వచ్చిన ప్రభుత్వం సంక్రాంతికి వెస్తామంటునే మళ్ళీ తిరకాసు పెట్టీ పంట సాగు చేస్తేనే రైతు భరోసా వేస్తామని రైతులను మోసం చేస్తున్న దన్నారు. ఇచ్చేదే పంట పెట్టుబడి కోసం అయినప్పుడు పంట వేస్తేనే వెస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.అయితే రైతులు అప్పు చేసి సాగు చేయాలా అని ప్రశ్నించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే షరతులు లేకుండా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించారు.ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకు రైతులు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం

### - భారీ ర్యాలీ ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల పై కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ డా.బి అర్ అంబేద్కర్ అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తి ఆయనకు అవమానం జరిగితే మనందరికీ జరిగినట్లే భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని,అమిత్ షా వ్యాఖ్యలపై ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. నిన్నటి వరకు రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పది అనే దుష్ప్రచారానికి సంఘ పరివార్ ను మోడీ ప్రభుత్వం ఉసిగొల్పుతోందన్నారు. ఒకవైపు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ అధికారాన్ని చలాయిస్తున్నద్దని, భారత జాతి ముద్దుబిడ్డ, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తలుచుకుంటే ఏమొస్తుందని అంటూ అవాకులు చెవాకులు పేల్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాటల వెనుక ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా దాగి ఉన్నదన్నారు. మనసు నిండా మనువాదాన్ని నింపుకొని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించే బిజెపి నేతలకు రాజ్యాంగబద్ధ పదవుల్లో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ అధ్యక్షులు, మరియు వివిధ విభాగల చైర్మన్ లు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మరియు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ వాదులు ప్రజాసామిక వాదులు పాల్గొన్నారు.

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి : బి.రాములు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. రాములు యాదవ్ మాట్లాడుతూ మొన్న జరిగిన పార్లమెంటులో సమావేశాలలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ అవహేళనతో అవమానపరచడం జరిగింది బిజెపి ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అయినటువంటి అమిత్ షా చేసినావంటి అనిచిత వాక్యాల పైన ఖండిస్తూ అమిత్ షాను రాజనామా చేయాలని కోరుతూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు విష్ణు ,మండల రైతు కమిటీ అధ్యక్షులు పి రాములు మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం - పియుఎస్‌సి, ఎస్‌టి,బిసి ఉద్యోగులు



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో అకాడమిక్ భవనంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ,ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ నాగం కుమారస్వామి మాట్లాడుతూ ,చట్టసభలలో భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. భారతదేశం లో సహజ సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలని, అహర్నిశలు శ్రమించి రాజ్యాంగ రచన చేస్తే ఈ విధంగా అవమానించడం తగదని,1950 లో భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చినా, ఇప్పటికి వరకు కొన్ని వర్గాలకు న్యాయం జరుగలేదని అన్నారు. హెూం మంత్రి తన వాఖ్యలను వెనుకకు తీసుకోకపితే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, ప్రజాస్వామ్య పంథాల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. సమావేశంలో డా కిషోర్ ,డా అర్జున్ కుమార్ ,డా రవి కుమార్ ,డా జిమ్మీ కార్టన్ ,డా పర్వతాలు , డా రవీందర్ గౌడ్ ,డా సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలు శిక్ష

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద ఈనెల 19వ తేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా కల్వకుర్తి మండలం లోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ (33) మద్యం తాగి మోటార్ సైకిల్ నడపడంతో పట్టుబడినాడు. అతనిపై కేసు నమోదు చేసి సోమవారం కల్వకుర్తి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జడ్జ్ మల్లేష్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది. ఇకపై ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ పి. మహేందర్ తెలిపారు.

